
# పతనం అంచు

## వారణాసి రామకృష్ణ



'సప్తగిరి వృద్ధాశ్రమం' అన్న బోర్డు అంత చీకట్లోనూ మెరుస్తూ కనిపిస్తోంది. చలికాలం కావటం వల్ల ఉదయం ఆరున్నర అవుతున్నా, ఇంకా బాగా తెల్లవారలేదు. అంతకు ముందు రోజు, అర్ధరాత్రి దాటాక ఆశ్రమంలో ఉంటున్న నిరంజనం అనే వ్యక్తి మరణించాడు. చీకటిగా ఉండటం మూలాన శవాన్ని ఇంకా ఎవ్వరూ గమనించలేదు. శవం శరీరం మీదంతా గాయాలు!


పైగా నాలిక బైటకొచ్చి శవం వికృతంగా ఉంది! రక్తం గడ్డకట్టి భయం కరంగా ఉంది!

రోజూ లాగే పాలు పోసే రంగన్న సైకిల్ దిగి గేటు తీసుకుని మెట్లు ఎక్కి లోనికెళ్ళబోయాడు. దూలానికి వేలాడుతున్న శవం కాళ్ళు అతని భుజానికి రాసు కున్నాయి. చప్పున రంగన్న ప్రక్కకి తిరిగి చూశాడు. ఒక్క క్షణం అతని శరీరం జలదరించింది. అప్రయత్నంగా కళ్ళు భయంతో విప్పారాయి..

కొయ్యబారిపో యిన వాడిలా తేరుకుని ఒక్క ఉదుటున బైటకి పరుగులు తీస్తూ కేకలు పెట్టాడు.

కలకలం ఆరంభమయింది. ఒక్కొక్కరుగా గుమికూడారు. ఏం జరిగిందో, ఎలా జరిగిందో అర్థంగాక దిగ్భ్రాంతిగా చూస్తున్నారు.

* * *



### దియా పాట్లు

హృతిక్ రోషన్ హీరో అవకముందు రాకేష్ రోషన్‌ను పట్టించుకున్న వారు లేరు. కానీ ఆ తరువాత రాకేష్ రోషన్ చుట్టూ హృతిక్ నటించే సినిమా ఛాన్స్‌ల కోసం హీరోయిన్లు తిరుగుతున్నారు. ఇప్పుడు ఇదే పరిస్థితుల్లో సురేష్ ఒబెరాయ్ ఉన్నాడు. వివేక్ ఒబెరాయ్ తొలి సినిమాతోనే స్టార్‌గా ఎదగడంతో దియా మిర్జా సురేష్ ఒబెరాయ్ ద్వారా ఆయన కొడుకు సరసన హీరోయిన్‌గా నటించే అవకాశం కోసం వారి ఇంటి చుట్టూ తిరుగుతోందట.

నిరంజనం పేదరికంలో పుట్టాడు. తండ్రి తాగొచ్చి కొడితే చిన్నప్పుడే ఇంట్లోంచి పారిపోయాడు. అనేక కష్టాలు పడ్డాడు. తర్వాత ఒక చోట పనికి కుదిరి నెమ్మదిగా సివిల్ డ్రాఫ్ట్స్‌మెన్ కోర్సు చేశాడు. ఓ ప్రాజెక్టులో ఎన్నెమ్మార్‌గా ఉద్యోగం దొరికింది. అక్కడ పని చేస్తూనే సివిల్ డిప్లమా పాసయ్యాడు. ఇంతలో పెద్ద ఆనకట్ట పనొకటి వచ్చింది. దాంతో నిరంజనానికి సూపర్‌వైజర్‌గా ప్రమోషన్ ఇచ్చి పంపారు. ఆనకట్ట పనిలో ఉండగానే సూపర్నెంటు కూతురు అతని ప్రేమలో పడింది. అక్కడితో నిరంజనం జీవితం మరో మలుపు తిరిగింది.

సూపర్నెంటు నిరంజనానికి మూడేళ్ళపాటు సెలవు ఇప్పించి డిగ్రీ చదివించాడు. ఆనక ప్రభుత్వ శాఖలో ఇంజనీర్‌గా అపాయింట్‌మెంట్‌తో పాటు కూతుర్నిచ్చి పెళ్ళి జరిపించాడు.

సినిమాల్లో మాదిరిగా అనేక మలుపులు తన జీవితంలో చోటు చేసుకోవటం నిరంజనానికి ఆశ్చర్యం కలిగించేది. ఒక్కోసారి భయం కూడా వేసేది. అయితే ప్రతి మలుపులోనూ అతను, రాముడితో సంభాషించి సలహా తీసుకునేవాడు. రాముడు ఎలా చెబితే అలా వినటం వల్లే తనీ విధంగా ఉన్నానని నిరంజనం చాలాసార్లు అనుకున్నాడు. సినిమాల్లో హీరోకి మల్లే ఎప్పుడు పడితే అప్పుడు వచ్చి ఆదుకునే రాముడు తనకూ ఒకడుండడం తన అదృష్టమని నిరంజనం మురిసిపోయేవాడు. అయితే

ఆ తర్వాత జరిగిన సంఘటనల్లో రాముడి ఉనికి నిరంజనానికి ఉలికిపాటు తెచ్చేదిలా తయారయింది.

ఆ రోజు నిరంజనం మొదటిసారి లంచం తీసుకున్నాడు. బెడ్రూమ్‌లో మంచం మీద కూర్చుని నోట్ల కట్టల్ని లెక్కపెట్టుకుంటుండగా ఎదురుగా-రాముడు! నిరంజనం చెయ్యి వణికి నోట్ల కట్టలు జారి క్రింద పడ్డాయి.

"ఎక్కడిదిరా ఇంత డబ్బు? ఎలా సంపాయించావురా? ఛీ ఛీ! బుద్ధి లేదూ! లంచం తీసుకుంటావా?" రాముడి గొంతులో కోపం.

నిరంజనానికి రాముడి మీద తొలిసారిగా ఆగ్రహం కలిగింది. చిరాగ్గా చూసి "ఇందులో బుద్ధి లేకపోవటానికేం వుందిరా! నిజానికి అది ఉండబట్టే దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకుంటున్నాను" అన్నాడు.

" ఆ మాట అనటానికి సిగ్గు లేదూ?"

"ఇందులో సిగ్గు పడేదేంట్రా బాబూ! ఈ పని అందరూ చేస్తున్నారు. పైగా పిల్లలు పెద్దవాళ్ళవుతున్న కొద్దీ ఖర్చులు పెరిగాయి."

"ఖర్చులు పెరగటం సహజం. కానీ నీ బుద్ధి వక్రమార్గం పట్టడమే దారుణం."

"దారుణమేముందీ! పెద్దాడ్ని ఇంజనీరు, రెండోవాడ్ని డాక్టరు చెయ్యాలి. అమ్మాయికి అమెరికా సంబంధం వచ్చింది.. బోలెడంత కట్నం ఇచ్చి పెళ్ళి చెయ్యాలి..."

"అందుకని ఈ గడ్డి తింటావా?"

"ఇది గడ్డా! ఎవడ్రా చెప్పింది. ఇది శ్రీ మహాలక్ష్మి. దీనికింకో పేరు పెడితే కళ్ళు పోతాయి."

"నేను చెప్పేదీ అదే! ఈ గడ్డికి అలవాటు పడ్డావో కళ్ళు నెత్తికెక్కి కనిపించడం మానేస్తాయి."

"అయితే ఇప్పుడేమంటావు?"

"బుద్ధిగా ఈ డబ్బుని ట్రెజరీలో జమ చేసి ఆ కాంట్రాక్టర్లు చేస్తున్న అన్యాయాలు బైటపెట్టు. ప్రజలకి ఉపయోగపడే ఇంజనీరువనిపించుకుంటావు."

"దాని వల్ల నాకేం ఉపయోగం?"

"స్వార్థం మానుకుంటే జీవితంలో సుఖపడతావు. బాగుపడతావు."

"కాదు! బాగుపడాలంటే స్వార్థంతోనే ప్రవర్తించాలి!"

"నువ్వు బాగా మారిపోయావు"

"అవును! నాలో మార్పు వచ్చింది. పరిస్థితులకి అనుగుణంగా మార్పు చెందటం సహజం."

"కానీ నువ్వు సహజంగా సాగాల్సిన జీవితాన్ని కోల్పోతావు."

"జీవితంలో సుఖంగా ఉండాలంటే కొన్నింటిని

## పాయసం పద్యాలు

### ఎవరికి ఎవరు?!

ఉన్నంత వరకే ప్రాణం
బంధాలు, అనుబంధాలు
ఆగిపోతే గుండె చప్పుడు
ఎవరికి ఎవరో అప్పుడు!?

### కవి స్పందన

రైలు ప్రయాణం కవికి
పెంచుతుంది స్పందన
ఎంతో రాయాలని వెళితే యింటికి
'లంక' కొంపలో ఉత్సాహం 'కంచికి'!

### సోంబేరి తనం వద్దు!

కాలంతో యాక్టివ్ మనమైతే
దారిపొడుగునా 'రత్నాలతో' మనం-
జోగుతూ మనముంటే, పోతుంటే
రాళ్ళే అన్నీ 'డైమండ్స్' కనం!

### ఏ సీజన్ మంచిది!

ఎండ వస్తే, వాన వస్తే
'ఛీ' పాడు అంటామే మనం
ఏకాలం ఎవరికిష్టం
చెప్పరు మరి 'జనం'

- పాయసం సుబ్రహ్మణ్య మహర్షి

కోల్పోవాలి."

"కానీ నువ్వు కోల్పోయేది విలువైన నీ జీవితమే."

"అనవసరంగా నన్ను భయపెట్టి నువ్వు భయపడకు."

"అయితే ఇక మారవా?"

"మారాననే చెబుతుంటే మారవా అని పిచ్చిగా ప్రశ్నిస్తావేంట్రా?"


"నీతో వాదించటం దండగని తోస్తోంది."

"నేనూ అదే అనుకుంటున్నాను."

"ఛీ ఛీ! నువ్వింతగా దిగజారిపోతావనుకోలేదు."

రాముడు వెళ్ళిపోయాడు నిరంజనం జీవితంలోంచి.

ఆ తర్వాత నిరంజనం విశ్వరూపం దాల్చాడు. ఏ పని చెయ్యాలన్నీ నోట్ల కట్టలు కళ్ళ పడాల్సిందే. నాలుగు మేడలు, రెండు కార్లూ, ఎంతో విలాసంగా సాగిపోతున్నా జీవితంలో అప్పుడప్పుడూ ముఖ్యంగా రాముడి ఆలోచన వచ్చినప్పుడల్లా నిరంజనం ఉలిక్కిపడేవాడు. సంఘర్షణతో నలిగిపోయేవాడు.



## కరీనా ఆక్రోశం

కపూర్ గర్ల్ కరీనా తనపై బాలీవుడ్‌లో చెలరేగుతున్న విమర్శలపై ఆక్రోశం వ్యక్తం చేస్తోంది. 'నాకు హృతిక్‌రోషన్, తుషార్ కపూర్, షారూఖ్‌లతో లింకుపెట్టారు. అలాంటి వాటిని నేను పట్టించుకోను, కానీ ఒక్కటి మాత్రం స్పష్టంగా చెప్పదల్చుకున్నాను. నేను సినిమాల్లోకి హీరోలతో రొమేన్స్ చెయ్యడానికి రాలేదు' అని చెబుతోంది. నటీనటులపై బురద జల్లడం నేడు అందరికీ ఫ్యాషన్ అయిపోయిందని వాపోతోంది. *(నిప్పులేందే పొగరాదు అనే విషయం కరీనాకు తెలియదా!)*

## బిపాసా ప్రేమాయణం

బిపాసా బసు ప్రస్తుతం జాన్ అబ్రహం ప్రేమ మత్తులో మునిగి తేలుతోంది. వీరిద్దరూ ఒకరి కౌగిట్లో మరొకరు ఒదిగి ఉండటం, ముద్దులు పెట్టుకోవడం, రాత్రిళ్ళు డిస్కోల్లో డాన్స్ చేస్తూ గడపటం చేస్తున్నారట. అంతేకాదు ముంబాయి చుట్టు ప్రక్కల ఉండే గ్రామాల్లో కూడా బిపాసా, జాన్ అబ్రహంలు కలిసి జంటగా కనబడుతున్నారట. *(పాపం డినో మోరియా!)*



నిద్ర పట్టేది కాదు. ఆకలి వేసేది కాదు. ఏం చెయ్యాలో అర్థంగాక పిచ్చెత్తిపోయేది.

ఒక్కోసారి అకస్మాత్తుగా ఎవరో కుదిపినట్టనిపించేది. ఉలిక్కిపడి చూస్తే - అక్కడ నవ్వుతూ నిలబడి రాముడు.

అతను రాగానే నోట్ల కట్టలన్నీ చిత్రంగా కట్ట కట్టిన గడ్డి కట్టల్లా కనిపించేవి. పసుపురంగులో కట్టలు కట్టిన గడ్డిమోపులు. వాటి దగ్గర్నుంచి వెగటు పుట్టించే ఒక రకం వాసన. కడుపులో దేవినట్టయి భళ్ళున వాంతి చేసుకున్నాడు.

కాస్సేపటికి తేరుకుని భయంగా మంచం జరిపాడు. మంచం క్రింద సీక్రెట్‌గా చేయించుకున్న అల్మారా తీసి నోట్ల కట్టల్ని తనివి తీరా చూసుకున్నాడు. ఇంతలో తలుపు తట్టిన చప్పుడు!

వెళ్ళి తీస్తే అతని దగ్గర పని చేసే ప్రసాదు. అతడ్ని ఆశ్చర్యంగా చూసి నిరంజనం "ఇదేంటి ప్రసాద్! ఇంతరాత్రి...."ప్రశ్నించాడు.

"రాత్రేంటి సార్! ఇది పట్టపగలు"

"పగలా?!" తల పట్టుకున్నాడు రెండు చేతులతో.

"సార్! అర్జంట్ విషయం సార్. మీ దగ్గరకి ఇప్పుడు కాంట్రాక్టర్ రామనారాయణ వస్తున్నాడని ఇన్‌ఫర్‌మేషన్ వచ్చింది సార్!"

"అవును. అయితే...?"

"ఆయన్తో డీలింగు పెట్టుకోకండి సార్. చాలా డేంజరు మనిషి. సిబిఐకి ఉప్పందించి మిమ్మల్ని ఇరికించే ప్రయత్నంలో వున్నాడని తెలిసింది సార్."

"ఏడిశాడు. వాడి సంగతి నేను చూసుకుంటాన్లే. నువ్వెళ్ళు." నిరంజనం కోపంగా తలుపు వేశాడు. గదిలో దీనంగా రాముడు నిలబడి చూస్తున్నాడు.

"రేయ్! నిరంజనం-కనీసం ఇప్పుడైనా నా మాట విను."

"ఏంట్రా వినేది. నిన్నెవడు రమ్మన్నాడ్రా!"

"నాశనమై పోతావు. ఆ గడ్డి తినకు."

"ఛప్! శ్రీ మహాలక్ష్మిని గడ్డి అని అనకు. కళ్ళుపోతాయి."

"వద్దురా!గడ్డి తినకురా!"

"మరోసారి గడ్డి అన్నావో మొహం పగలగొడతాను."

"వెధవా! గడ్డి! గడ్డి! తినకురా..."స్వరం హెచ్చించేసరికి క్రోధంతో నిరంజనం ఫ్లవర్‌వాజ్ విసిరేశాడు. డ్రెస్సింగ్ టేబుల్ అద్దం భళ్ళుమని పగిలింది.

ఇంతలో కాంట్రాక్టర్ రాక-తర్వాత జరగాల్సినవన్నీ జరిగాయి. కోర్టులు-కేసులు, వీటి కోసం బోలెడంత ఖర్చయిపోయింది. ఈ ఉపద్రవం లోంచి బైటకొస్తుండగానే క్యాన్సర్‌తో భార్య మరణం-కొడుకులు ఆస్తులు పంచుకుని విడిపోయారు. కూతురు అమెరికా నుంచి వచ్చి ఆశ్రమంలో చేర్పించేసి చేతులు దులుపుకుని వెళ్ళిపోయింది.

ఒక్కసారిగా ఒక్కడైపోయాడు. ఒంటరిగా మిగిలిపోయాడు.

ఆ రోజు నిరంజనంకి గుండె నొప్పి వచ్చింది. హడావుడిగా ఆస్పత్రిలో చేర్చారు. డాక్టర్ పరీక్షించి,

"మీకు లేని రోగం లేదు. బి.పి, షుగరు కంట్రోల్‌లో ఉంచుకోవాలి. లేకపోతే చాలా ప్రమాదం" హెచ్చరించాడు.

వణికిపోతూ నిరంజనం "ఏం చెయ్యాలో చెప్పండి" దీనంగా అడిగాడు.

"ఆశ్రమం వాళ్ళకి అన్ని విషయాలు చెప్పాను. వాళ్ళు ఏం పెడితే అది తినండి. ఎలా చెబితే అలా చెయ్యండి."

ఆ రాత్రి ఆశ్రమంలోని వ్యక్తి ప్లేట్లో భోజనం తీసుకొచ్చాడు. పదార్థాల్ని చూసి నిరంజనం ఆశ్చర్యపోయాడు.

నిరంజనాన్ని తేరిపార చూసి "అలా ఆశ్చర్యపోతారేంటి? ఇది ప్రకృతి సహజంగా లభించే గోధుమ గడ్డి" అతను చెప్పగానే నిరంజనం తుళ్ళిపడ్డాడు.

"గడ్డా!!"

"అవున్సార్! ఒంటికి చాలా మంచిది. ముఖ్యంగా షుగర్ కంప్లైంటు ఉన్న వాళ్ళు ఈ గోదుమ గడ్డి తినాలి" నిరంజనంకేమీ వినిపించలేదు. చెవుల్లోంచి హోరు.



## ప్రేమ వల

సెక్సీ డాన్సర్ ఇషా గోపికర్ ఒక కప్పు కాఫీతో 'తుమ్ బిన్' హీరో ప్రియాంషూ బెనర్జీని వల్లో వేసుకుంది. ప్రియాంషూ ప్రస్తుతం మూడు చిత్రాల్లో నటిస్తున్నాడు. ప్రియాంషూ భార్య మాలినీ శర్మ నుంచి విడాకులు తీసుకున్నాడు. దీనితో ఇషా గోపికర్ ఈ సూపర్ హిట్ హీరోను తన సొంతం చేసుకోవాలనే ప్రయత్నంలో ఉంది.

"ఊఁ తినండి సార్!" గట్టిగా అరుపు విని అప్రయత్నంగా దాన్ని చేతుల్లోకి తీసుకుని నోటికి దగ్గరగా పెట్టాడు.

అంతే. గట్టిగా నవ్వు. ఆ నవ్వు రాముడిది.

"ఏంట్రా?ఏం తింటున్నావు? గడ్డా!! హ్హా...హ్హా...హ్హా..." పగలబడి నవ్వుతున్నాడు. నిరంజనం చేతులు వణికాయి. కళ్ళు తేలిపోయి, హఠాత్తుగా కనిపించడం మానేశాయి. "నా కళ్ళు కనిపించడం లేదు!!"గట్టిగా కేకలు వేశాడు.

డాక్టర్లు వచ్చి పరీక్షించారు. "పాపం ఐసైట్ పూర్తిగా పోయింది. షుగర్ని కంట్రోల్ చెయ్యలేకపోయాడు."

హఠాత్తుగా మళ్ళీ రాముడి నవ్వు చెవుల్లో హోరెత్తుతోంది.

"శ్రీమహాలక్ష్మి. దీనికింకో పేరు పెడితే కళ్ళు పోతాయి."

నిరంజనం ఉద్రేకంగా పైకి లేచాడు. డాక్టర్లు, ఆశ్రమంలోని వాళ్ళు ఆశ్చర్యంగా చూశారు. "మీరు ప్రశాంతంగా ఉండాలి. లేకపోతే పెరాలిసిస్..."డాక్టర్ చెప్పే లోగానే "పెరాలిసిస్ అంటే పక్షవాతం. రేయ్...నిరంజనం! పక్షవాతంతో కాళ్ళు చేతులు పడిపోయి దిక్కులేని చావు చస్తావు. జాగ్రత్తరోయ్!!"రాముడు వ్యంగ్యంగా అరిచాడు. నీరసంగా నిస్సహాయంగా నిరంజనం బెడ్ మీద కూలిపోయాడు.


అర్ధరాత్రి దాటాక ఆకలికి తాళలేక మూత తీసి తినబోతుండగా రాముడు మళ్ళీ "రేయ్! తినరా! బాగా తిను. ఇన్నాళ్ళూ అన్యాయంగా ప్రజల కడుపు కొట్టి అవినీతి గడ్డి తిన్నావు. ఇప్పుడు నిజం గడ్డి తింటున్నావు. తినరా, గడ్డి తినరా!! హ్హా...హ్హా...హ్హా!!"నవ్వాడు గట్టిగా..

"బాస్టర్డ్! రేయ్ రాముడూ నిన్ను చంపేస్తాను."

"నన్నేం చంపుతావురా! గడ్డి తిని సుఖపడతానని బీరాలు పలికావు."

"అవున్రా! పలికాను. ఇప్పుడు నిన్ను చంపి మరీ ఈ గడ్డి తింటాను" ఆవేశంగా నిరంజనం ముందుకురికాడు. గడప తగిలి బొక్కబోర్లా పడ్డాడు. నుదురు చిట్లింది. గోడ తగిలి మోకాలికి గాయమై నెత్తురు ప్రవహించింది. అయినా అతను లెక్క చెయ్యలేదు.

"రాస్కెల్! నీ అంతం చూస్తాను" అవమానంతో, ఆగ్రహంతో రగిలిపోతూ నిరంజనం స్టూల్ లాగి దాని మీదకెక్కి తాడుతో కంఠం చుట్టూతా ఉరిముడి బిగించాడు.



## జగపతిబాబు బిజీ

జగపతి బాబు ఇక తెరమరుగున పడిపోయాడనుకున్న సమయంలో దశ తిరిగింది. దీనితో జగపతి బాబు మళ్ళీ బిజీ అయ్యాడు. అయితే మరో చిత్రంలో నటించడానికి గ్యాప్ ఎక్కువ తీసుకున్నాడు. కారణం కథల ఎంపికలో శ్రద్ధ వహించడమే అని అంటున్నాడు. ఇంతకు ముందు నటించిన చిత్రాలు విఫలం వడానికి తాను దర్శకులను గుడ్డిగా నమ్మి చిత్రాలను అంగీకరించడంతో ఈ సమస్య ఎదురైంది. ఇక ముందు తగిన జాగ్రత్తలు తీసు కుంటానని చెబుతున్నాడు.

అయినా రాముడు నవ్వు ఆపలేదు.

"స్టుపెడ్ ఫెలో! నీ ప్రాణం తీస్తాను."

బలంగా నిరంజనం కాళ్ళతో స్టూల్ని తన్నేశాడు. అంతసేపూ వికటాట్టహాసం చేసిన రాముడు ఒక్కసారిగా నిశ్శబ్దమైపోయాడు.

అప్పటికి సూర్యుడు పైకి లేచాడు. ఆశ్రమమంతా వెలుతురు పరుచుకుంది. ఒళ్ళంతా గాయాలతో, బీభత్సంగా భయంకరంగా ఉన్న శవాన్ని చూసి ఆశ్రమంలోని వాళ్ళంతా భయభ్రాంతులకి లోనయ్యారు. భయంతో రొప్పుతున్న రంగన్న భుజం మీద చెయ్యి వేసి "ఏం జరిగింది రంగన్నా?" ఎవరో అడిగారు.

గగుర్పాటుకి గురయిన రంగన్న మాటలు కూడదీసుకుంటూ ఇలా చెప్పాడు. "నిరంజనం బాబుగోరు ఆత్మహత్య చేసుకున్నారు సార్!!" ❋